# నా మాట

తెలుగు కళా సమితి సభ్యులకు, అతిథులకు, రచయితలకు ఉగాది శుభాకాంక్షలు. 1984లో దూరదృష్టితో కొంతమంది పెద్దలు అమెరికాలో మన తెలుగు సంస్కృతి మన పిల్లల ద్వారా చిరకాలం వర్థిల్లాలి అనే ధ్యేయంతో తెలుగు కళాసమితిని ప్రారంభించారు. వీరిలో ముఖ్యులు జొన్నాడ రామకృష్ణ (మొదటి అధ్యక్షుడు), కిడాంబి రఘునాథ్, కె.వి.రావు, దామా వెంకయ్య, చలికొండ రామకృష్ణ. సారస్వత, సాంస్కృతిక, సాంఘిక కార్యక్రమాలు తెలుగు కళాసమితిని వర్ణిస్తాయి. జనవరి 1984లో తెలుగు జ్యోతి కిడాంబి రఘునాథ్ సంపాదకీయంతో ప్రారంభమయింది. చేతి వ్రాతతో రాసిన రచనలతో 16 పేజీల తెలుగు జ్యోతి వెలువడింది 25 ఏళ్ళ క్రితం. ఇప్పటిదాకా ఈజ్యోతి నిరాటంకంగా వెలగడానికి కారణం ఎంతోమంది తమ రచనలను మాకు అందజేయడమేకదా! ఈ 25 సంవత్సరాలలో జరిగిన కార్యక్రమాలు, సన్మానాలు, పురోగతి 'తెలుగు కళా సమితి -తెలుగు జ్యోతి' రచనలో చూస్తారు.

ఇప్పుడు తెలుగు కళా సమితి 25వ సంవత్సరంలో అడుగు పెడుతోంది. ఈ సందర్భంలో ఓరుగంటి వేణు సలహాతో, తెలుగు కళాసమితి ట్రస్టీల అనుమతితో ఈ ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్నాం. 'ప్రేమ' అనే థీముతో కథలు, కవితలు, వ్యాసాలను పోటీలకు ఆహ్వానించాం. 70 రచనలు వచ్చాయి అనేక ప్రదేశాలనుంచి. తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి మేము అడిగిన వెంటనే పోటీలకు వచ్చిన రచనలని సమీక్షించి, బహుమతి పొందదగిన రచనలను నిర్ణయం చేయడానికి అంగీకరించి సహాయ పడిన నిడదవోలు మాలతి, పెమ్మరాజు వేణుగోపాలరావు, విన్నకోట రవిశంకర్, మృత్యుంజయుడుగార్లకు మా ధన్యవాదాలు, మా అభ్యర్థనని మన్నించి తమ ప్రత్యేక రచనలను పంపిన రచయితలకు మా కృతజ్ఞతలు, పోటీలో ఎంపికకాని రచనలను రాబోయే సంచికలలో ప్రచురించడానికి అనుమతిచ్చిన రచయితలకు మా ధన్యవాదాలు.

ఈ ప్రత్యేక సంచికను తయారు చేయడానికి వైదేహి శశిధర్, రాధ, ఉప్పల అనంత సుధాకర్, శ్యామలదేవి దశిక ఎంతో విలువైన సహాయం చేశారు. ఈ ప్రత్యేక సంచిక కూర్పులో మాకు అన్ని విధాలుగా అండగా వుండి వారి సహాయ సహకారాలని అందించిన శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారికి, ఆయన ఆధ్వర్యాన ఇండియాలో రచనలను టైపుచేసి, బొమ్మలు వేసి చాల కృషితో ఈ సంచికను తయారు చేసిన ఆయన మిత్రవర్గానికి, "ప్రేమ" అనే శీర్షికని సూచించి, ఈ సంచికని రూపొందించటంలో మాకు ఎంతగానో సహాయపడిన ఓరుగంటి వేణుగోపాలకృష్ణగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ఈ ప్రచురణకి కావలసిన ధన సహాయం చేసిన శ్యామల రామకృష్ణ ఏలేశ్వరపు, జ్యోతి కె.వి.రావు, సత్యవతి యుగంధరరావు వల్లభనేని, భారతి భావరాజు, నందివాడ ప్రేమానంద్, కానుమూరి సునీత, ఓరుగంటి వేణుగోపాలకృష్ణ, వైదేహి శశిధర్, మంజుల-వెంకట్ మల్లాది, కామేశ్వరి-సుబ్రహ్మణ్యం గంటి, ఇందిర-శ్రీహరి మాలెంపాటి, లక్ష్మి-శ్రీనివాస్ కల్లూరి, సీత-ప్రసాద్ అవటపల్లి, సీతాదేవి-కృష్ణబాబు, రాజా కనుకొల్లు, బాలచందర్ జయరామన్, లక్ష్మిరాజారావు బండారు, వేముల రోహిణి కుమార్, అషా వైకుంఠం, మురళి బుక్కపట్నం, రంజన్ వడ్లపాట్ల గార్లకు, బహుమతి పొందిన రచనలకు పురస్కార ప్రదాతలకు, ఎడ్వటైజరుగా సహాయం చేసినవారికి తెలుగు కళా సమితి కార్యవర్గం తెలుగు జ్యోతి సంపాదకవర్గం తరుపున ధన్యవాదాలు.

**-భావరాజు మూర్తి**

Telugu Jyothi Special Issue - April 2008